# బీఆర్ఎస్ గెలుపును ఆపడం ఎవరితరం కాదు

- మ్యానిఫెస్టో అద్భుతంగా ప్రజల్లోకి వెళ్లింది..
- సంక్షేమాన్ని ఆపాలన్న కాంగ్రెస్ లేఖలపై ప్రజల ఆగ్రహం
- వెయ్యిచ్చి గుడుంబా పోస్తే ఓట్లేస్తారన్న రేవంత్‌రెడ్డి గిరిజనులకు క్షమాపణ చెప్పాలి
- సీఎం ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్‌తో బీఆర్ఎస్‌లో జోష్
- విజయవంతం చేసిన పార్టీ శ్రేణులు, ప్రజలకు కృతజ్ఞతలు
- మీడియా సమావేశంలో మంత్రి సత్యవతిరాథోడ్

మహబూబాబాద్, అక్టోబర్ 28 : సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ సక్సెస్‌తో బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత జోష్ పెరిగిందని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బిందు, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతుబంధు వద్దని, సంక్షేమ పథకాలు ఆపాలని కాంగ్రెస్ విడుదల చేస్తున్న లేఖలపై అన్నదాతలు, ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. రూ.వెయ్యి ఇచ్చి గుడుంబా పోస్తే ఓట్లు వేస్తారని అవమానించిన కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గిరిజనులను అవమానించాడని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అంటేనే మోసమని, బీఆర్ఎస్ అంటేనే ప్రజల్లో ఓ నమ్మకమన్నారు. రైతులు, పెన్షన్‌దారులంతా కేసీఆర్ వెంట ఉన్నారని, మూడోసారి అధికారంలోకి ఖాయమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అద్భుతంగా ప్రజల్లోకి వెళ్లిందని, మా గెలుపును ఆపడం ఎవరితరం కాదని చెప్పారు. ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ రాష్ట్రంలో కనుమరుగు కానున్నాయన్నారు. రైతుబంధు సృష్టికర్త కేసీఆర్ అని, మళ్లీ అధికారంలోకి రాగానే ఎకరాకు ఏటా దశలవారీగా రూ.16 వేలు అందిస్తామన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మీ ద్వారా పేదల మహిళలకు నెలకు రూ.3వేలు ఇస్తామన్నారు. రైతు బీమాలాగానే రూ.5 లక్షల బీమా పథకాన్ని కోటి కుటుంబాలకు అందించే బాధ్యత సీఎం కేసీఆర్ తీసుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్లను రూ.5వేలు చేయబోతున్నామని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.15 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని వివరించారు.

# గిరిజన ద్రోహి రేవంత్‌రెడ్డి

**బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు రవినాయక్**



కురవి: మాట్లాడుతున్న బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్

కురవి, అక్టోబర్ 28 : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లంబాడాల, గిరిజనుల ద్రోహి అని తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్ అన్నారు. కురవి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు రూ. 1000, గుడుంబాకు ఓట్లేస్తారంటూ రేవంత్‌రెడ్డి చులకనగా మాట్లాడడం విచారకరమన్నారు. గిరిజనుల గుండెల్లో బీఆర్ఎస్ తిష్టవేసుకొని ఉందన్నారు. తండాలు, గిరిజన గూడెలను పంచాయతీలుగా చేసి, గిరిజనులకు రాజకీయ భవిష్యత్ కల్పించిన మహానాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. రిజర్వేషన్లు పెంచి వారికి ఆరాధ్యుడయ్యాడన్నారు. జాతి కోసం అనేక పోరాటాలు చేసిన బెల్లయ్యనాయక్‌కు టికెట్ ఇవ్వాలని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు డిమాండ్ చేసిన సందర్భంగా రేవంత్‌రెడ్డి లంబాడా జాతిపై ఈ విధంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. అంటే లంబాడాలు రేవంత్‌రెడ్డి దృష్టిలో కేవలం ఓట్లు అమ్ముకునే వాళ్ల మాదిరిగా కన్పిస్తున్నారా? అని మండిపడ్డారు. గిరిజన జాతిని అవమానించిన రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ తక్షణమే టీపీసీసీ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. జాతి కోసం వీరోచిత పోరాటాలు చేసిన బెల్లయ్యనాయక్‌పై రేవంత్‌రెడ్డికి ఈ విధమైన అభిప్రాయం ఉంటే, సామాన్య గిరిజన ప్రజలపై ఎంత అక్కసు ఉందో దీనిని బట్టి అర్థం అవుతుందన్నారు. కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని గిరిజనులు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మరోసారి గిరిజనులపై నోరు జారితే ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీరోలు ఎంపీటీసీ తేజావత్ భోజ్యానాయక్, గిరిజన నాయకులు వీరన్ననాయక్, శ్రీనునాయక్, యుగేందర్ నాయక్, అజ్మీరా కిరణ్‌నాయక్, మిట్టు నాయక్, సుమన్‌నాయక్, కిస్టునాయక్, రాజునాయక్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతాం

మరిపెడ, అక్టోబర్ 28 : గిరిజనుల మనోభావాలు దెబ్బతీసిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగంగా గిరిజనలోకానికి క్షమాపణ చెప్పాలని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుడు జర్పుల కాలునాయక్ డిమాండ్ చేశారు. గిరిజన ఓటర్లపై ఆయన చేసిన వికృత వ్యాఖ్యలు తీవ్ర మనోవేదనకు గురి చేశాయన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో గిరిజనులకు సముచిత గౌరవం దక్కిందన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం డిపాజిట్ దక్కదన్నారు.

### లంబాడాల తడాఖా చూపిస్తాం..

నర్సింహులపేట, అక్టోబర్ 28 : లంబాడాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షమాపణ చెప్పాలని, లేకపోతే లంబాడాల తడాఖా చూపిస్తామని ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు లావుడ్య ఉదయ్ హెచ్చరించారు. లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బెల్లయ్యనాయక్‌కు టికెట్ ఇవ్వాలని ఉద్యమం చేస్తే లంబాడోళ్లకు రూ. వెయ్యి, గుడుంబాపోస్తే వాళ్లే ఓటేస్తారని రేవత్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. పార్టీలు మార్చినంత మాత్రాన నిజస్వరూపం మారదని, అహంకారపు మాటలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని, లేకుంటే కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

## పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ




నర్సింహులపేట పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్

నర్సింహులపేట, అక్టోబర్ 28: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శనివారం రాత్రి ఎస్పీ సంగ్రామ్‌సింగ్ జీ పాటిల్ ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు పరిశీలించారు. వచ్చే శాసనసభ ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రతలను అక్కడి పోలీస్ అధికారులు, సిబ్బందికి వివరించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట ఎస్సై సతీశ్ ఉన్నారు.

## రైలుకింద పడి యువకుడి ఆత్మహత్య

నెక్కొండ, అక్టోబర్ 28: మండలంలోని అప్పల్‌రావుపేటకు చెందిన వడ్డె హర్షవర్ధన్(19) రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు శనివారం రైల్వే పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. హర్షవర్ధన్ పదో తరగతి 2000–21లో ఫెయిలయ్యాడు. ఆతర్వాత జీవితంపై విరక్తి చెంది ఇంటికన్నె–నెక్కొండ రైల్వేస్టేషన్ మధ్య మడిపెల్లి రైల్వేగేట్ సమీపంలో అప్‌లైన్‌లో గుర్తుతెలియని రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం శవపంచనామా చేసి మృతుడి తండ్రి నాగరాజుకు మృతదేహాన్ని అప్పగించారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ మృతి

గీసుగొండ, అక్టోబర్ 28: రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని కోనాయిమాకుల పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ సమీపంలోని వరంగల్ నర్సంపేట ప్రధాన రోడ్డుపై శనివారం రాత్రి జరిగింది. ఎస్సై శ్వేత కథనం ప్రకారం.. నర్సంపేట నుంచి వరంగల్ వైపు సుమారు 70 ఏండ్ల వయస్సు మహిళ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తోంది. నర్సంపేట నుంచి వరంగల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టడంతో ఆమె తలకు బలమైన గాయమై అక్కడిక్కడే మృతి చెందింది. మృతురాలు రకా వేసుకొని ఉంది. పోలీసులు ప్రమాద ఘటన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి మృతురాలి ఆచూకీ కోసం ఆరా తీస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**మెడనొప్పి వేధిస్తుందా..**



★మెడనొప్పి తీవ్రంగా ఉండి, మెడ ఎటు కదిలించిన వంగినా మెడనొప్పి తీవ్రంగా వేధిస్తుంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214. NTW-00

**WANTED**

★Urgent Requirement Female Tele-callers in Corporate Banking, Finance Sector, Salary+Incentives. Job Location Hanamkonda. Cell: 8886188690 NTW-5680

★శ్రీ విజయలక్ష్మి వెజ్ – నాన్ వెజ్ పచ్చళ్ళు గ్రామాలలో సేల్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 30 వేలు+ ఉంటుంది. బైక్ తప్పనిసరి మండలానికి ఒకరు మాత్రమే ఆసక్తి గలవారు సంప్ర : 9030585133 KMM-00

★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819. NT-320424

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600. NT-320535

**WANTED TEACHERS**

★Principal/ Incharge, P.E.T, Primary English Teacher, Contact/ Watsapp to 8790720106, 8688691056. NTW-00

**మీ ఆదాయం, మీ చేతుల్లో**

★అందరు ఉన్న స్థితి నుండి ఉన్నతి స్థితికి చేరాలనుకునే వారికి శుభవార్త, పార్ట్/ ఫుల్ టైం పనిచేస్తూ నేలకు 50 వేల నుండి 1లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. సంప్ర: 9848931457. NTW-13453

**PLOT FOR SALE**



★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999. NT-318030

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438. NT-320354

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-315036

**BUSINESS OFFER**

★ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811. NT-318050

**CHANGE OF NAME**

★I, SHAZIA AFREEN, W/o. MOHAMMAD JAVEED of my minor son name as MOHD GULAM YAZDANI have changed my son name to MOHAMMAD ZUHAIB, S/o. MOHAMMAD JAVEED, R/o. H.No. 3-1-259, Kakatiya Colony, Hanamkonda, Hanumakonda Dist.-506001, T.S, Indian, and solemnly declare. NTW-00

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565